ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 జయశంకర్ భూపాలపల్లి
శుక్రవారం 4 జూలై 2025





కొందరికే రుణ పరపతి!

- ప్రణాళికలు ఘనం.. పంచదమే పూజ్యం..
- లక్ష్యంలో సగానికే పంట రుణాల పరిమితి
- పోడు, అసైన్డ్ రైతులకు మొండి చెయ్యి
- రుణాల్లో సింహభాగం గ్రామీణ బ్యాంకు నుంచే..
- వాణిజ్య బ్యాంకర్ల కొర్రీలతో అన్నదాతలు సతమతం
- ప్రాధాన్యత రంగాలకు అంతంత మాత్రమే
- ఇతర వర్గాలకు పుష్కలం
- మూడేళ్లుగా 75 శాతం దాటని జారీ
- ఈ ఏడాది లక్ష్యం రూ.2920 కోట్లాట..

భూపాలపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): రుణ పరపతి కొందరికి మాత్రమే అందుబాటులో ఉంటోంది.. ఏటా వార్షిక రుణ ప్రణాళిక పేరిట ఆర్భాటంగా లక్ష్యాలు.. నిర్ణయిస్తున్నా రుణాల జారీలో మాత్రం బ్యాంకర్లు మొండి చేయి చూపుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి కీలకమైన పంట రుణాల విషయంలో రుణ వితరణ ప్రక్రియలో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల మరో సారి రూ.2920.33 కోట్లతో క్రెడిట్ ప్లాన్‌ను సిద్ధం చేశారు. అయితే ఈ ఏడాది కూడా పంట రుణాలతో సహా ప్రాధాన్య, ఇతర రంగాల రుణాల జారీ ప్రక్రియ ఇంకా మందకొడిగానే సాగుతోంది. తాజా అంచనాల ప్రకారం ఈ ఏడాది కూడా రుణాల జారీ సరళతరం చేయక పోవడంతో 75 శాతానికి మించి రుణాలు జారీ అయ్యేఅవకాశం లేదని పరిశీలకులు అంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ఆరంభం కావడంతో రైతులు పంట రుణాల కోసం బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారు. పంట రుణాల జారీ విషయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొంత వరకు రైతులకు రుణాలను సులభంగానే జారీ చేస్తున్నా వాణిజ్య బ్యాంకులు మాత్రం సవాలక్ష కొర్రిలు పెడుతు రుణాల జారీకి మోకాలడ్డుతున్నాయన్న విమర్శలను ఎదుర్కొంటున్నాయి. క్రెడిట్ ప్లాన్ ప్రకారం జారీ చేస్తున్న ఈ రుణాలను కూడా బ్యాంకర్లు ఎక్కువగా వ్యవసాయేతర అనుబంధ రంగాలు, చిన్న తరహా పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెబుతున్నారు. 2025 వార్షిక ప్రణాళిక ప్రకారం జిల్లాలో మొత్తం రూ.2920 కోట్ల లక్ష్యానికి గాను ఈ సారి కూడా రూ.2000 కోట్లు దాటే అవకాశం లేదని భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రకటించిన రుణప్రణాళికలో 50 శాతం పంట రుణాలు మరో 25 శాతం ఇతర రంగాలకు రుణాలను జారీ చేయాలని నిర్ణయించారు. గత మూడేళ్లుగా రుణ వితరణ ప్రక్రియ 75 శాతానికి మించి ముందుకు కదలడం లేదని గణాంకాలను బట్టి తెలుస్తోంది.

కొందరికే పంట రుణాలు..

భూపాలపల్లి జిల్లాలో మొత్తం 1.20లక్షల మంది రైతులు 2.47లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ పనులు ముమ్మరం కావడంతో విత్తనాలు, ఎరువులు, కూలీలకు వేతనాల వంటి అవసరాల కోసం బ్యాంకు రుణాల కోసం క్యూ కడుతున్నారు. అయితే లీడ్ బ్యాంకు పంట రుణాల విషయంలో నిబంధనలు సరళతరం చేయాలని సమావేశాలు పెట్టి బ్యాంకర్లను ఆదేశిస్తున్నా బ్యాంకర్లు మాత్రం పెడచెవిన పెడుతున్నారని అంటున్నారు. అంతేకాకుండా గతంలో పంట రుణాలు సకాలంలో చెల్లించని రైతుల విషయంలో నానా ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు చెబుతున్నారు. అది కాకుండా ఆర్ఓఎఫ్ఆర్(పోడు పట్టాలు), అసైన్డ్ భూములకు సంబంధించిన భూముల్లో పంటలు సాగు చేసే రైతులకు బ్యాంకులు రుణాలిచ్చేందుకు నిరాకరిస్తున్నాయి. దాంతో విధి లేని పరిస్థితుల్లో రైతాంగం ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుంటూ ఆర్థికంగా చితికి పోతున్నారు. ఆర్ఓఎఫ్ఆర్ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇచ్చినప్పటికీ రుణాల రికవరి సమయంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్న సాకు చెప్పి వాణిజ్య బ్యాంకులు రుణాలిచ్చేందుకు మొండికేస్తున్నాయని అంటు న్నారు. కాస్తో, కూస్తో వ్యవసాయ పరపతి సంఘాల వద్ద రుణం లభిస్తున్న అది ప్రాథమిక అవసరాల కూడా సరిపోని పరిస్థితి ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది వర్షాలు ముందుగానే కురియడంతో రైతులు విత్తనాలు నాటారు. అయితే ఆ తర్వాత తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడి నాటిన విత్తులు మొలకెత్తకుండా పోవడంతో రెండో సారి విత్తనాలు నాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం పంట రుణాలు తీసుకున్న రైతులు కూడా మళ్లీ పెట్టుబడి కోసం దిక్కులు చూడాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని (మిగతా 8వ పేజీలో)

సొంత డబ్బులతో కల్వర్టు నిర్మాణం

ఐక్యత చాటిన గిరిజనులు



కల్వర్టు నిర్మాణం చేసుకుంటున్న గ్రామస్థులు

వెంకటాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆ గిరిజనులు ఏకమై తమ ఐక్యతను చాటారు. ప్రభుత్వాలు పరిష్కరించని సమస్యను పరిష్కరించు కున్నారు. మండలంలోని ఆలుబాక పంచా యతీ పరిధిలోని ముత్తారం గిరిజనులు తమ సొంత డబ్బులతో ఒంటేరువా గుపై గురువారం కల్వర్టును నిర్మించుకున్నారు. గ్రామానికి సరైన రోడ్డు సౌక ర్యం లేకపోవడం, వాగులపై వంతెనలు లేకపోవడంతో గ్రామస్థులు వర్షాకా లంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామపెద్దల నిర్ణయంతో 120 కుటుంబాలు కుటుంబానికి రూ.4వేల చొప్పున చందాలు వేసుకుని కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టారు. కాగా, గ్రామానికి రోడ్డు సౌకర్యం, కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టాలని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టిం చుకోలే దని వాపోయారు. ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అందరం కలిసి కల్వర్టు నిర్మాణం చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామ పెద్దలు కుంజా సూరిబాబు, బొగ్గుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

దొరతనంపై రణకేతనం

- నైజాం నిరంకుశత్వంపై ఎగిసిన రగల్‌జెండా దొడ్డి కొమురయ్య
- వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాటం
- ఊరేగింపులో వస్తుండగా దేశ్‌ముఖ్ గూండాల కాల్పులకు బలి
- కొమురయ్య మరణంతో ఎగిసిన సాయుధ పోరాటం
- నేడు కడవెండిలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి

6లో



దొడ్డి కొమురయ్య (ఊహా చిత్రం)

టీబీ రోగులకు నిరంతరం వైద్యసేవలు అందించాలి

- ఎన్‌హెచ్‌ఎం అదనపు కార్యదర్శి ఊర్వశిసింగ్

భూపాలపల్లి కలెక్టరేట్, జూలై 3(ఆంధ్రజ్యోతి): టీబీ వ్యాధిని ప్రారంభదశలోనే గుర్తించి వైద్యం అందించడం ద్వారా టీబీని అడ్డుకోవచ్చని ఎన్‌హెచ్‌ఎం అదనపు కార్యదర్శి ఊర్వశిసింగ్ అన్నారు. గురువారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ రాహుల్‌శర్మతో మాట్లాడిన ఎన్‌హెచ్‌ఎం అదనపు కార్యదర్శి ఊర్వశిసింగ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ నిర్ధారణ అయిన రోగులకు నిరంతరం వైద్యసేవలు అందించాలన్నారు. నిరంతర వైద్యసేవలు అందిస్తూ పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు టీబీ లక్షణాలు ఉన్న 95,669 మందిని గుర్తించి ఇప్పటి వరకు 6,991 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టీబీ నిర్ధారణకు అవసరమయ్యే ఎక్స్‌రే యంత్రాలను ఏర్పాటుచేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరీక్షలు చేసేందుకు ఆర్బీఎస్‌కే వాహనాలను వినియోగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, ఇంచార్జీ డిఎంహెచ్ఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలోకి భారీగా వరద నీరు

ఎగువ నుంచి 94,500 క్యూ సెక్కుల ఇన్‌ఫ్లో - 6లో..

మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులు

- పక్కా ప్రణాళికతో అమలు చేయాలి
- మహాజాతర ఏర్పాట్ల పూర్తికి ఆరునెలల సమయం
- క్షేత్రస్థాయిలో పరిశీలించి మాస్టర్ ప్లాన్‌పై నివేదిక సమర్పించాలి
- ఆదివాసి సంప్రదాయాలకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు
- భూసేకరణకు పూజారులు, గిరిజనులు సహకరించాలి
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్



మేడారం పరిసరాలను పరిశీలిస్తున్న శైలజారామయ్యర్



వనదేవతల గద్దెల డిజైన్

ములుగు/తాడ్వాయి జూలై 3(ఆంధ్రజ్యోతి): రెండేళ్లకోసారి జరిగే మేడారం మహాజాతరకు పక్కా ప్రణాళికలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ అధికారులను ఆదేశించారు. తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గద్దెల పరిసరాలను, క్యూ లైన్లు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, కన్నెపెల్లి సారలమ్మగుడి, చిలకలగుట్ట పరిసరాలు జిల్లా కలెక్టర్ దివాకర, సీఎస్ సలహాదారు గోవిందహరితో కలిసి పరిశీలించారు. అనంతరం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. తదనంతరం ఐటీడీఏ అతిథి గృహంలోని సమావేశ మందిరంలో మహా జాతర అభివృద్ధిపనులపై సంబంధిత అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వాస్తుశిల్పి రాజశేఖర్ మేడారం మాస్టర్ ప్లాన్‌ను స్లైడ్ షో ద్వారా పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ స్లైడ్ షోలో జంపన్నవాగు అభివృద్ధి పనులు, పలు వంతెలనల ఏర్పాటు, అధునాతన కూడళ్ల ఏర్పాటు, రోడ్డు విస్తరణ పనులు, దేవస్థానం చుట్టూ అభివృద్ధి, భక్తుల కోసం విశాలమైన క్యూలైన్ల ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు, భక్తుల వసతి, పూజారుల వసతి, గిరిజన సంఘాల వసతి, స్నాన ఘట్టాలు, అన్నదాన సత్రాలు, ప్రసాదాల కౌంటర్ల ఏర్పాటు, గద్దెలు, పరిసరాలు ముఖ ద్వారాలు రాతి కట్టడాలతో నిర్మించేలా చేసిన డిజైన్‌లను చూపించారు.

అనంతరం శైలజారామయ్యర్ మాట్లాడుతూ 2026 మహా జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉన్నత సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. 100 ఏళ్లకు పైగా నిలిచి ఉండేలా శాశ్వత నిర్మాణాలు చేపడతా మన్నారు. మేడారం అభివృద్ధికి పూజారులు, దేవాదాయశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా (మిగతా 8వ పేజీలో)

తనకు అన్ని అర్హతలు ఉన్నా 'ఇందిరమ్మ' ఇల్లు రాలేదని ఓ యువకుడు గ్రామ వాట్సాప్ గ్రూపులో పెట్టిన పోస్టు.. అతడి ప్రాణాలనే బలిగొన్నది. అటు అధికార పార్టీ నాయకులు, ఇటు పోలీసులు బెదిరింపులకు దిగడంతో అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయిలో చోటుచేసుకుంది. పోలీసుల భయంతో చుక్క రమేష్(29) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాంగ్రెస్ నాయకులు, పోలీసుల కారణంగానే రమేష్ ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు, గ్రామస్తులు ఆరోపించారు. మృతదేహంతో జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంపై నిలదీసిన రమేష్‌ను కాంగ్రెస్ ప్రభుత్వమే పొట్టనపెట్టుకుందని బీఆర్ఎస్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాగా, వాట్సాప్‌లో అనుచిత వ్యాఖ్యలతో మానసికంగా వేధించి రమేష్ ఆత్మహత్యకు కారణమైన చల్వాయికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ములుగు డీఎస్పీ రవీందర్ తెలిపారు. కాగా, రమేష్ అంత్యక్రియలు గురువారం రాత్రి చల్వాయిలో ముగిశాయి.

- ఆంధ్రజ్యోతి, గోవిందరావుపేట

ప్రాణం తీసిన పోలీసు భయం

చల్వాయిలో ఉరివేసుకొని నిరుపేద యువకుడి బలవన్మరణం



రమేష్ మృతదేహం వద్ద రోదిస్తున్న అమ్మమ్మ విశాల

- 'ఇందిరమ్మ' ఇల్లు రాకపోవడంతో వాట్సాప్‌లో పోస్టింగ్‌లు
- ప్రభుత్వానికి వ్యతిరేక పోస్టులు పెడుతున్నాడని పోలీసుల జోక్యం
- సెల్‌ఫోన్ స్వాధీనం.. స్టేషన్‌కు రావాలని ఆదేశం
- కేసు పెడతారేమోననే భయంతో ఆత్మహత్య
- రాస్తారోకో చేసిన బంధువులు, బీఆర్ఎస్ శ్రేణులు
- వాట్సాప్‌లో వేధించిన నలుగురిపై కేసు నమోదు

6

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వం



బస్టాండ్‌లో రాస్తారోకో చేస్తున్న బడే నాగజ్యోతి, పార్టీ నాయకులు

- రమేష్ మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి
- బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి
- ఏటూరునాగారంలో నాగజ్యోతిని అడ్డుకున్న పోలీసులు
- బస్టాండ్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో


ఏటూరునాగారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖూనీ చేస్తున్నారని, చుక్క రమేష్ మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న నాగజ్యోతిని గురువారం ఏటూరునాగారంలోని అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు అక్కడికి చేరుకున్నారు. అయితే, చల్వాయికి వెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో నాగజ్యోతి తిరిగి మండల కేంద్రంలోని పార్టీ నాయకుడు తాడూరి రఘు ఇంటికి చేరుకున్నారు. కాగా, పోలీసులు అక్కడికి కూడా రావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు నాగజ్యోతితో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా బస్టాండ్ చేరుకున్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. చుక్క రమేష్ అనే యువకుడి మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు కూడా వెళ్లకుండా అడ్డుకోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చుక్క రమేష్ ఇంటికి వెళ్లి బెదిరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు పోలీసులకు సమాచారం అందించి రమేష్‌ను బెదిరించారని, అతని సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారని ఆమె తెలిపారు. బెదిరింపులకు భయపడి రమేష్ ఆత్మహత్య చేసుకున్నాడా..? లేక హత్య జరిగిందా..? అనే విషయంపై స్పష్టత లేదని పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి ఇల్లు, రూ. 25 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఎమ్డీ. ఖాజా పాషా, కిరణ్, పద్మ, కాళ్ళ రామకృష్ణ, మెరుగు వెంకటేశ్వర్లు, కట్కూరి కిరణ్, బాస శరత్, బాసాని శేఖర్, దీపాక శ్రీరామ్, సప్పిడి వెంకట్రాం, వావిలాల ముత్తయ్య, రమేష్, బోజరావు పాల్గొన్నారు.

దొరతనంపై రణకేతనం

» నైజాం నిరంకుశత్వంపై ఎగిసిన రగల్‌జెండా దొడ్డి కొమురయ్య
» వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం
» ఊరేగింపులో వస్తుండగా దేశ్‌ముఖ్ గూండాల కాల్పులకు బలి
» కొమురయ్య మరణంతో రగిలిన సాయుధ పోరాటం
» నేడు కడవెండిలో ఆయన 79వ వర్ధంతి


కడవెండిలోని దొడ్డి కొమురయ్య స్మారకస్తూపం

దేవరుప్పుల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): భూమి కోసం.. భుక్తికోసం.. బానిస బంధాల విముక్తి కోసం.. వెట్టిచాకిరి నిర్మూలన కోసం నడుం బిగించి తెలంగాణ గడ్డపై నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య. నైజాం సర్కార్ దేశ్‌ముఖ్‌ల కుట్రలతో చిందిన కొము రయ్య రక్తంతో తెలంగాణ రక్త సిక్తమైంది. బాంచెన్ దొర అంటూ దొర పెత్తనంలో నలిగిన వాళ్లను బందూకులు చేతబట్టి పోరాడే దిశగా నడిపించిన ధీరుడు దొడ్డి కొము రయ్య. రజాకార్లు, దేశ్‌ముఖ్‌ల చర్య లను నిలదీస్తూ వారికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న కొమురయ్యను దేశ్‌ము ఖ్‌ల గుండాలు కాల్చి చంపి నేటికి(జూలై 4)79 ఏళ్లు పూర్తవుతున్నాయి.


దొడ్డి కొమురయ్య (ఊహా చిత్రం)

తూటాలకు ఎదురొడ్డి..

విస్నూర్ ప్రాంత గ్రామాలతో పాటు కడవెండిలో దేశ్‌ముఖ్ అనుచ రుల ఆగడాలకు వ్యతిరేకంగా 1946 జూలై 3న ఉద్యమకారులతో గ్రామ స్థులు సమావేశమయ్యారు. జూలై 4న విస్నూర్ దేశ్‌ముఖ్ రాంచంద్రా రెడ్డి చర్యలకు నిరసనగా కడవెండి ప్రజలు అస్నాల రాజన్న ఇంటి ముందు నుంచి ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు వస్తున్న సమ యంలో దక్షిణం వైపు ఉన్న ఇంట్లో నుంచి దేశ్‌ముఖ్ గుండాలు తూటా ల వర్షం కురిపించారు. ఊరేగింపులో ముందు వరుసలో ఉన్న దొడ్డి కొము రయ్య, దొడ్డి మల్లయ్యలకు తూటాలు తగిలాయి. కొమురయ్య పొట్టలోకి ఎక్కువ తూటాలు దూసుకు పోవటంతో రాత్రి పది గంటల సమయంలో నేలకొరిగి అమరుడ య్యాడు. కొమురయ్య సోదరుడు దొడ్డి మల్లయ్య ప్రాణాపాయస్థితి నుంచి బయట పడ్డాడు.

దొరపై తిరబడి..

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెం డిలో 1928లో దొడ్డి గట్టమ్మ, కొండయ్యల దంపతులకు కొమురయ్య జన్మించాడు. కొమురయ్యకు 16వ ఏటా 1944లో కొమురమ్మతో వివాహం జరి గింది. పాలకుర్తి మండలం విస్నూర్ కేంద్రంగా 60గ్రామాలను దేశ్‌ముఖ్ రాపాక వెంకట రాంచంద్రారెడ్డి, ఆయన భార్య జానమ్మ దొరసాని, కుమారుడు బాబుదొర ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ పీడించేవారు. 1943లో ఆంధ్ర మహాస భలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించు కున్నారు. కడవెండికి చెందిన నల్ల నర్సింహులు, దొడ్డి మల్లయ్య, దావిద్‌రెడ్డి, వడ్డెనర్సయ్య, నల్ల కొండయ్య, మచ్చ రామయ్య, జంపాల లింగయ్య, పంతం లచ్చయ్య, పాముకుంట్ల ముత్తిలింగం, మాశెట్టి రాంచెంద్రయ్య, ఎర్రంరెడ్డి రామకృష్టారెడ్డి, పైండ్ల యాదగిరి తదిత రులు నైజాం సర్కారుకు వ్యతిరేకంగా ఉద్యమానికి ఈ ప్రాంతం నుంచి సహకరించారు. 1946లో నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాటం ప్రారంభమైంది. గ్రామరక్షక దళాల పేరుతో నాడు గుత్పల సంఘాలను ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేసుకున్నారు.

ఎగిసిన ఉద్యమం..

కొమురయ్య వీర మరణంతో తెలంగాణ ప్రాంత మంతా ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగసిప డ్డాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరా టంలో రక్తాన్ని చిందించి నేలకొరిగిన తొలి అమర వీరుడిగా కొమురయ్య పేరు, ఊరు చరిత్ర పుటల్లో నిలిచి పోయింది. కొమురయ్య అమరుడైన నాటినుంచి నేటి వరకు కడవెండి గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద వర్ధంతి సభలను విప్లవ, కమ్యూనిస్టు పార్టీలు నిర్వహిస్తూనే ఉన్నాయి. 50వ వర్ధంతి సభను సీపీఐ ఆధ్వర్యంలో 1996లో పెద్ద ఎత్తున నిర్వ హించారు. దొడ్డి కొమురయ్య స్మారక భవనం నిర్మిస్తా మని సీపీఐ హామీ ఇచ్చి నెరవేర్చింది. ఆయన పేరిట స్మారక భవనం నిర్మించుకోగా పలు కార్యక్రమాలకు ఉపయోగంలోకి వచ్చింది.

నేడు కడవెండిలో వర్ధంతి సభ

సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం కడవెండిలో నిర్వహించే కొమురయ్య 79వ వర్ధంతి సభను విజ యవంతం చేయాలని మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య కోరారు. ఉదయం 11గంటలకు సభ ప్రారంభమవుతుందని కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, రాష్ట్ర సమితీ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జన గామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్. రాజారెడ్డిలు హాజరవుతారని వెల్లడించారు.


ప్రత్యేక అలంకరణలో భద్రకాళి అమ్మవారు

ఉగ్రప్రభ త్వరితమాత అలంకరణలో అమ్మవారు

8వ రోజుకు చేరిన భద్రకాళి శాకంబరీ వేడుకలు

వరంగల్ కల్చరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగరంలోని భద్రకాళి దేవాలయంలో జరుగుతున్న శాకంబరీ వేడుకలు గురువా రం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యపూజ అనంత రం అష్టమికి ఆది దేవత శంకరుడు దశమహా విద్యల్లో కాళీక్రమంను అనుసరించి ఉదయం ఉగ్రప్రభ.. జ్ఞానశక్తిని త్వరితమాత గాను అలంకరించి పూజారాధన చేశారు. అమ్మవారి విభూతి అయిన ఈ ఉగ్రపభ మాతకు ప్రత్యంగిరా అనే నామం కూడా ఉంది. ఈ అమ్మ వారు భక్తులను అనుగ్రహించి అభయమిస్తుందని అర్చకులు భద్ర కాళి శేషు తెలిపారు. కాగా, పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పోలీసు అధికారుల సమీక్ష

ఈ నెల ఆషాడశుద్ధ పౌర్ణమి రోజు భద్రకాళి అమ్మవారి శాకంబరీ అలంకరణ సందర్భంగా వేలాది మంది భక్తులు తరలిరానున్న నేప థ్యంలో ఆలయంలో క్యూలైన్లు, ప్రసాదం, మంచినీరు, బాదంపాలు, మజ్జిగ పంపిణీ, వాటర్‌ప్రూఫ్ పరదాలు ఏర్పాటు చేయాలని సమీక్ష లో నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో ఆలయ ఈవో శేషుభార తి, సూపరింటెండెంట్ అద్దంకి విజయ్‌కుమార్, మట్టెవాడ సీఐ గోపి, ఎస్సై సాయికిరణ్, ట్రాఫిక్ పోలీసులు, ధర్మకర్తలు టి.వీరన్న, ఓరు గంటి పూర్ణచందర్, కాంత్రి, సతీష్, మయూరి, స్రవంతి, ఆంజనే యులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్య దక్షిణ యాత్రకు ప్రత్యేక రైలు

జనగామ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తీర్థయాత్రలకు వెళ్లే వారి కో సం రైల్వే శాఖ ప్రత్యేక రైలును అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐఆర్‌సీటీ సీ టూరిజం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పీవీ వెంకటేశ్ అన్నారు. జనగామ రైల్వే స్టేషన్‌లో గురువారం ఐఆర్‌సీటీసీ టూరిజం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ప్రత్యేక రైలును అందుబాటు లోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. దివ్య దక్షిణ యాత్ర జ్యోతిర్లింగం, తిరువణా మలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేండం, తిరుచ్చి, తంజవూరుల కు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును హైదరాబాద్ నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు. జూలై 19 నుంచి జూలై 26 వరకు ప్రయాణం ఉంటుందని ఈ యాత్ర సికింద్రాబాద్, జనగామ, కాజీ పేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడురు మీదిగా రేణిగుంట వెళ్తుందన్నారు. అక్కడి నుంచి ఆలయాలకు ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఒక్కొకరికి సాధారణ టికెట్ ధర రూ. 14,100, 3ఏసీ రూ.22,300, 2ఏసీ 29,200 ఉం టుందన్నారు. ప్రతీరైలులో 718 మంది ప్రయాణికులు ఉంటారని, ప్రతీ 70 మందికి ఇద్దరు కోఆర్డినేటర్లు, కోచ్‌కి ఒక సెక్యూరిటీ గార్డ్ అందుబాటులో ఉంటూ సౌకర్యాలను సమకురుస్తారని తెలిపారు. సీసీ కెమెరాలతో భద్రత, హోటళ్లు, భోజనం, వాటర్ బాటిల్స్ కూడా ఉచితంగా ఇస్తామన్నారు. ఇతర వివరాలకు 9701360701, 9281030711, 9281030712 నంబర్లను సంప్రదిం చగలరని తెలిపారు. అనంతరం తీర్థయాత్రలకు సంబంధించిన కరపత్రా లను ఆవిష్కరించారు. టూరిజం మానిటర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్

ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం


సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ బస్సు నడుపుతున్న డ్రైవర్

నర్సంపేట టౌన్, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): ఓ ఆర్టీసీ డ్రైవర్ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నిర్ల క్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో ప్రయా ణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందోనని ఆందోళ నకు గురైన ఘటన గురువారం నర్సం పేట నుంచి వరంగ ల్‌కు వెళ్తున్న బస్సులో జరిగింది. సెల్‌ఫోన్ చూస్తూ, మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని ట్రాఫిక్ సిబ్బంది, పోలీసులు ఎంత అవగాహన కల్పిస్తున్నా కొంత మంది డ్రైవర్ల తీరు మారడం లేదు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం క్షేమం అనే భరోసాతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను కాదని ఆర్టీసీని ఆశ్రయిస్తే.. కొంతమంది డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ఆర్టీ సీపై నమ్మకం పోతున్నది. గురువారం ఉదయం 10 గంటల వరకు నర్సంపేట డిపోకు చెందిన టీఎస్ 03 యూబీ 8600 నెంబర్ గల బస్సు ప్రయాణికులతో బయలుదేరింది. ఇదే సమయంలో బస్సు డ్రైవర్ తన సెల్‌ఫోన్‌లో 20 నిమిషాల పాటు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందారు. నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తించిన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

గోదావరిలోకి భారీగా వరద నీరు

» ఎగువ నుంచి 94,500 క్యూ సెక్కుల ఇన్‌ఫ్లో » బ్యారేజీలోని 14 గేట్లు ఎత్తి దిగువకు 1,02,400 క్యూసెక్కుల నీళ్లు విడుదల

కన్నాయిగూడెం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్కసాగర్ ప్రాజెక్టు వద్ద గోదా వరి నది పరవళ్లు తొక్కుతోంది. మూడు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షా లతో మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల నుంచి ప్రవహిస్తున్న ప్రాణ హిత, ఇంద్రావతి నదుల నుంచి వరద నీరు భారీగా వచ్చి గోదావరిలో చేరింది. ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 94,500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండడంతో తుపా కులగూడెం బ్యారేజీలోని 14 గేట్లు పైకి ఎత్తి దిగువకు 1,02,400 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. బ్యారేజీ పూర్తి స్థాయి నీటి మట్టం 6.94 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 3.925 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నాయి. ఇదిలాఉండగా, మండలంలోని గుట్టల గంగారం వద్ద ఉన్న జె.చొక్కారావు దేవా దుల ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి పంపింగ్ కొనసాగుతోంది. ప్రాజెక్టులోని ఫేస్-2లోని రెండు మోటార్ల ద్వారా భూపాలపల్లి జిల్లా భీంఘనపురం రిజర్వాయర్‌కు 494 క్యూసెక్కుల నీటిని ఎత్తి పోస్తున్నారు. సమ్మక్కసాగర్ వద్ద 79.65 మీటర్ల నీటిమట్టం నమోదు కాగా, దేవాదుల ఇంటెక్‌వెల్ వద్ద 79.95 మీటర్ల నీటి మట్టం నమోదైంది.


తుపాకులగూడెం బ్యారేజీ నుంచి దిగువకు వెళ్తున్న వరద నీళ్లు


కాళేశ్వరం వద్ద ప్రవహిస్తున్న గోదావరి

కాళేశ్వరం వద్ద..

మహదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి 6మీటర్ల 30 సెంటీమీటర్ల వరకు వరదనీరు చేరింది. ఐదు రోజుల నుంచి నదీ ప్రవాహం పెరుగుతూ, తగ్గుతూ వస్తుండగా తాజాగా గురువారం కురిసిన వర్షాలకు ఒక్కసారిగా వరద నీరు చేరి మెట్ల వద్దకు నీరు ఎగబాకింది. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణహిత నది పరవళ్లు తొక్కుతుండడంతో వరద నీరు పెద్ద ఎత్తున పెరిగింది.

మేడిగడ్డ బ్యారేజీకి 77,500 క్యూసెక్కుల నీరు

మహదేవపూర్ రూరల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీకి వరదనీరు పెరుగుతోంది. బ్యారేజీలోకి 77,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద గోదావరి ప్రవాహం రెండు మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది.

ప్రాణం తీసిన పోలీసు భయం

» చల్వాయిలో ఉరివేసుకొని యువకుడి బలవన్మరణం
» 'ఇందిరమ్మ' ఇల్లు రాకపోవడంతో వాట్సాప్‌లో పోస్టులు
» ప్రభుత్వానికి వ్యతిరేక పోస్టులు పెడుతున్నాడని పోలీసుల జోక్యం » కేసు పెడతారేమోననే భయంతో ఆత్మహత్య

గోవిందరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు లేరు.. అమ్మమ్మే సర్వస్వం.. ఆపై పేదరికం.. ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఆశప డ్డాడు.. కానీ ఆయన ఆశలు నెరవేరలేదు.. లబ్ధిదారుల జాబితాలో పేరు లేకపోవడంతో ఆవేదనకు లోనయ్యాడు.. ఊళ్లోని వాట్సాప్ గ్రూపు లో తన బాధను పంచుకున్నాడు.. అయితే ఈ చాటింగ్ ప్రభుత్వానికి వ్యతిరేకమని భావించిన పోలీసులు ఆ యువకుని మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. విచారణ నిమిత్తం స్టేషన్‌కు రావాలని ఆదేశించారు.. భయంతో వణికిపోయిన అతడు ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయిలో గురువారం ఉదయం ఈ సంఘటన జరిగింది. పోలీసుల భయంతో చుక్క రమేష్ (29) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలి లా ఉన్నాయి.. చుక్క స్వరూప-గట్టయ్య దంపతులకు రమేష్, మౌనిక సంతానం. అనారోగ్యంతో స్వరూప, గట్టయ్యలు కొన్నేళ్లక్రితం మృతి చెం దారు. మౌనికకు వివాహమై అత్త వారింటికి వెళ్లగా రమేష్ చల్వా యిలోని తన అమ్మమ్మ శెట్టి విశాల వద్ద ఉంటున్నాడు. ఇంకా పెళ్లి కాలే దు. హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పనిచేసిన ఆయన కొద్దిరోజుల క్రితం చల్వాయికి వచ్చాడు. ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకోగా జాబితాలో పేరు రాలేదు. తనకు అన్ని అర్హతలున్నా ఇల్లును మంజూరు చేయలేదని, అనర్హులకు ఇచ్చారంటూ 'చల్వాయి సమాచారం' అనే వాట్సాప్ గ్రూపులో పోస్టులు పెట్టాడు.


చల్వాయిలో రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు

ఇదే గ్రూపులో సభ్యులుగా పస్రా ఎస్సైతోపాటు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు. ఈ క్రమం లో ఇరు పార్టీల అభిమానులు ఒకరినొకరు విమర్శించుకుంటూ పోస్టులు పెట్టుకున్నారు. మంత్రి సీతక్క, ములుగు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్త నాగన్న పేరిట సోషల్ మీడి యాలో వైరల్‌గా మారిన లేఖను రమేష్ ఈ గ్రూపులో పోస్టు చేశాడు.

వాట్సాప్ గ్రూపులో పోస్టుల యుద్ధాన్ని పస్రా ఎస్సై కమలాకర్ గమనించారు. ఆయన ఆదేశాలతో బుధవారం సాయంత్రం చల్వాయికి వచ్చిన ఓ పోలీసు కానిస్టేబుల్... రమేష్ మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నాడు. గురువారం స్టేషన్‌కు రావాలని సూచించాడు. తనపై కేసులు పెడతారేమోనని రమేష్ భయాందోళనకు గురయ్యాడు. అమ్మమ్మ బంధువుల ఇంటికి వెళ్లడంతో గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో రమేష్ దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పక్కింట్లో ఉండే అలుగం రమేష్ అనే వ్యక్తి గమనించి చుట్టుపక్కల వారికి తెలిపాడు. విషయం తెలుసుకున్న పస్రా ఎస్సై కమలాకర్ చల్వాయికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇంట్లో వెతకగా రమేష్ రాసిన సూసైడ్ నోట్ లభ్యమైనట్లు తెలిసింది. వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాడనుకున్న మనవడు ఆత్మహత్య చేసుకోవడంతో అమ్మమ్మ విశాల గుండెలవిసేలా రోదించింది.

రమేష్‌ది ప్రభుత్వ హత్య

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, జర్నలిస్టు లు, సామాన్యులపై రాష్ట్రమంత్రి సీతక్క అనుచరులు భౌతిక దాడుల కు పాల్పడుతున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంపై నిలదీసిన రమేష్‌ను కాంగ్రెస్ ప్రభుత్వమే పొట్టనపెట్టుకుందని ధ్వజమెత్తారు. ములుగు ఏరియా ఆస్పత్రి మార్చురీ వద్ద రమేష్ మృతదేహానికి నివాళులర్పిం చిన ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. అమాయక యువకుడి మృతికి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

మృతదేహంతో ఆందోళన

కాంగ్రెస్ నాయకులు, పోలీసుల కారణంగానే చుక్క రమేష్ ఆత్మ హత్య చేసుకున్నాడని బంధువులు, గ్రామస్థులు ఆరోపించారు. మృతదే హంతో జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ జి ల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు రమేష్ కుటుంబ సభ్యు లను ఓదార్చారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించిన వారిపై భౌతికదా డులకు పాల్పడటమేకాక ఆత్మహత్యకు ప్రేరేపించేలా భయభ్రాంతులకు పాల్పడటం ములుగు జిల్లాలో కాంగ్రెస్ నాయకులకు పరిపాటిగా మా రిందని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ములుగు సర్కిల్ పోలీసులు కూడా చల్వాయిలో మోహరించారు. రాస్తారోకో ప్రభావంతో రహదారికి ఇరువైపులా పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపో యాయి. ఆందోళనను విరమింపజేసిన పోలీసులు రమేష్ మృతదేహాన్ని ములుగులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం జరిపించారు. మృతుడి అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేశారు. కాగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మృతుడి అంత్యక్రియలకు తక్షణ సాయంగా రూ.50వేలు అందజేశారు.

వాట్సాప్‌లో వేధించిన నలుగురిపై కేసు

చుక్క రమేష్ అమ్మమ్మ శెట్టి విశాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాట్సాప్ లో అనుచిత వ్యాఖ్యలతో మానసికంగా వేధించి రమేష్ ఆత్మ హత్యకు కారణమైన చల్వాయికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ములుగు డీఎస్పీ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పబ్లిక్ న్యూసెన్స్ అంశంపై బుధవారం సాయంత్రం డయల్ 100కు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా పస్రా పోలీసులు చల్వాయికి వెళ్లారని, మద్యం సేవించిన స్థితిలో రమేష్ ఉన్నట్లు గుర్తించి తిరిగి వెళ్లిపోయారని తెలి పారు. మృతుడు రమేష్‌పై ఎటువంటి కేసు నమోదు చేయలేదని స్పష్టం చేశారు.

రవీందర్, ములుగు డీఎస్పీ



shanthi TALKIES
MYTHRI MOVIE DISTRIBUTORS LLP
RELEASING TODAY
SIDDHARTH
SARATH KUMAR
3BHK
'Every Ordinary Family has an Extraordinary Story'
WRITER - DIRECTOR SRI GANESH
PRODUCED BY ARUN VISWA


ప్రపంచవ్యాప్తంగా
నేడే
విడుదల
జురాసిక్ వరల్డ్
IN CINEMAS JULY 4
RELEASING IN ENGLISH, HINDI, TAMIL AND TELUGU
IN 3D
UNIVERSAL


ANIL SUNKARA PROUDLY PRESENTS
SKYLINE MOVIES
SHOW TIME
నేడే
విడుదల
WRITTEN & DIRECTED BY
MADHAN DAKSHINAMOORTHY
PRODUCER
KISHORE GARIKIPATI (G K)


ప్రపంచవ్యాప్తంగా
జూలై
11
విడుదల
IT BEGINS
A JAMES GUNN FILM
DC STUDIOS
సూపర్‌మ్యాన్
SUPERMAN
ONLY IN CINEMAS JULY 11
IN ENGLISH, HINDI & TELUGU
IN 3D & IMAX 3D
REAL D 3D Dolby Cinema IMAX
WARNER BROS. PICTURES RELEASE THROUGH NVR CINEMA - 9966963111


SMT. ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
DIL RAJU PRODUCTION
T-SERIES
నేడే
విడుదల
NITHIIN
తమ్ముడు
SRIRAM VENU
RAJU SHIRISH
K V GUHAN B.AJANEESH LOKNATH SH.PRAWIN PUDI G M SEKHAR



పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి

తాడ్వాయి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడారం గ్రామంలో డ్రైనేజీ, పారిశుద్ధ, అంతర్గత రోడ్ల సమస్యలను పరిష్కరించాలని గ్రామానికి చెందిన సమ్మక్క పూజారి సిద్దబోయిన లక్ష్మణరావు అన్నారు. గురువారం ఆంధ్రజ్యోతితో ఆవేదన పంచుకున్నారు. గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని వాటిపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. జంపన్నవాగులో ఊరట్టం కాజ్‌వేనే పూర్తిగా తొలగించాలని చాల మంది రైతులు వరదల సమయంలో పొలాలు కోతలకు గురై నష్టపోతున్నారని తెలిపారు. నెలలో సుమారు 50 వేల మందికి పైగా భక్తులు మేడారం వస్తున్నారని వారు అటవీ ప్రాంతాలలో వదిలిన వ్యర్థాలు తొలగించాలన్నారు.

ఆర్టీసీ బస్సులు నడపాలని రాస్తారోకో

వెంకటాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ సీపీఎంపార్టీ ఆధ్వర్యంలో నాయకులు గురువారం మండలకేంద్రంలో భద్రాచలం -వెంకటాపురం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడారు. ఎదిర గ్రామం వద్ద రాళ్లవాగుపై నిర్మించిన వంతెన కుంగిపోయి నెలలు గడుస్తున్నా పనులు పూర్తి చేయడంలేదని, దీంతో గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో భద్రాచలం డిపో నుంచి వెంకటాపురం, వాజేడు మండలాలకు నడుస్తున్న ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశా రని అన్నారు. విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. గంటకుపైగా రాస్తారోకో నిర్వహించడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై కొప్పుల తిరుపతిరావు సిబ్బందితో సంఘటన వద్దకు చేరుకుని ఆందోళన కారులకు నచ్చజె ప్పే ప్రయత్నం చేశారు. డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎస్సై వరంగల్ డిపో నుంచి వెంకటాపు రానికి వస్తున్న బస్సులనైనా ఎదిర వరకు నడిపించేందుకు చర్యలు తీసుకోవా లని డిపో మేనేజర్‌కు వివరించారు. మండల నాయకులు కట్ల నర్సింహాచారి, చిట్టెం ఆదినారాయణ, కోకిల మాణిక్యం, పోశాలు, సాంబి, ఆనంద్, సమ్మయ్య పాల్గొన్నారు.



భద్రాచలం -వెంకటాపురం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

వాహనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఏటూరునాగారం రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల కోసం వాహనాలు సమకూర్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లావ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఆయా పనులకు అవసరమైన వాహనాలు కలిగిన గిరిజన ఏజెన్సీలు ఈనెల 8వతేదీలోపు ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీటికి సంబంధించిన దరఖాస్తు ఫారాలు ఐటీడీఏ కార్యాలయంలో లభ్యమవుతాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8374210939(శివప్రసాద్, డీఏవో)ను సంప్రదించాలని పీవో సూచించారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

వెంకటాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జవహర్‌నగర్ మోడల్‌స్కూల్/కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీటీ కామర్స్ ఇంగ్లిష్ సబ్జెక్టులు, పీజీ, బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో 7న పాఠశాలలో నిర్వహించే ఇంట ర్వ్యూకు హాజరుకావాన్నారు.

రమేష్ మృతికి కారణమైన నాయకులను శిక్షించాలి

వెంకటాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న చుక్కల రమేష్‌ను వేధించిన కాంగ్రెస్ నాయకులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జాగృతి ములుగు జిల్లా నాయకుడు అంతటి రాము గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో రోజురోజుకూ జరుగుతున్న కాంగ్రెస్ నాయకుల ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్నరోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి

భూపాలపల్లిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్ల నియంత్రించాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మహారాజ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యా హక్కు చట్టానికి పూర్తిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చిల్లులు పొడుస్తున్నాయని అన్నారు. సమావేశంలో నాయకులు మహర్షి, అరబిందో, గణేష్, ప్రసాద్, రవి, శశి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంపును సీజ్ చేసిన అధికారులు

టేకుమట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద ఎత్తున ఇసుకను డంపు చేశారు. బుధవారం అర్ధరాత్రి నుంచి తెల్లవారే వరకు మానేరు వాగు నుంచి జేసీబీ సహాయంతో సుమార్ 30 ట్రిప్పులకు పైగా ఇసుకును ట్రాక్టర్ల సాయంతో గ్రామ శివారులోని క్రీడ ప్రాగంణంలో డంపు చేశారు. కాగా సమాచారం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు ఇసుక డంపులను పరిశీలించి వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ విజయలక్ష్మీ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు. అనుమతి తీసుకునే ఇసుకను తీసుకెళ్లాలని సూచించారు.

గుడుంబాను పట్టుకున్న పోలీసులు

వెంకటాపురం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను గురువారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి ఆటోలో అక్రమంగా గుడుంబా తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పీఎస్సైలు తిరుపతిరెడ్డి, సాయికృష్ణలు సిబ్బందితో మండలకేంద్రంలో వాహన తనిఖీలు చేపట్టారన్నారు. ఈక్రమంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 360లీటర్ల గుడుంబా ప్యాకెట్లు లభ్యమయ్యాయని, దీంతో గుడుంబాతోపాటు ద్విచక్రవాహనం, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన మల్లేష్, కమలాపురం గ్రామానికి చెందిన నిమ్మల మనోజ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

గురుకులం ప్రిన్సిపాల్ నాగలక్ష్మికి డాక్టరేట్

కాటారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి):కాటారం గిరిజన సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్, గణిత విభాగ పరిశోధకురాలు నకీర్త నాగలక్ష్మి డాక్టరేట్ పట్టా సాధించారు. ఈ మేరకు గురువారం బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ బీ శ్రీనివాస్ డాక్టరేట్ పట్టా సాధించినట్లు వెల్లడించారు. గణితం అధ్యాపకురాలైన నాగలక్ష్మి గత రెండేళ్లుగా ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ నుంచి ' ఏ స్టడీ ఆఫ్ సర్టైన్ క్లాస్ ఆఫ్ యూనివలెంట్ హార్మోనిక్ ఫంక్షన్స్ అండ్ రిలేటెడ్ సబ్ క్లాసెస్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ డాక్టరేట్ సాధించారు. నాగలక్ష్మికి రెటైర్డ్ ప్రొఫెసర్ వీ శ్రీనివాస్ పరిశోధన మార్గదర్శకుడిగా పనిచేశారు. డాక్టరేట్ పట్టా సాధించిన ప్రిన్సిపాల్ నాగలక్ష్మికి ఆర్‌సీవో హరిసింగ్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

బదిలీపై వెళ్తున్న డీఎస్‌వోకు సన్మానం

భూపాలపల్లి కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి శ్రీనాథ్‌ను ప్రభుత్వం పెద్దపల్లి జిల్లా డీఎస్‌ఓగా బదిలీ చేసింది. ఈమేరకు సివిల్‌సప్లై కమీషనర్ చౌహన్ బుధవారం ఉత్వర్వులు వెలువరించారు. భూపాలపల్లి డీఎస్‌ఓగా నిర్మల్ డీఎస్‌ఓగా పనిచేస్తున్న కిరణ్‌కుమార్‌ను నియమించారు.పెద్దపల్లికి బదిలీ వెళ్తున్న శ్రీనాథ్‌ను అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ గురువారం కలెక్టరేట్ సన్మానించారు.శాలువ,బొకేతో ఘనంగా సన్మానించిన ఆయన చేసినసేవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో డీఎం రాములు, డీపీఆర్వో శ్రీనివాస్, డీఎస్‌ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

చిట్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) :హైదరాబాదులోని ఎల్.బీ స్టేడియంలో నేడు నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. ఈమేరకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో నాయకులకు పలు సూచనలు చేశార చిట్యాల ఏఎంసీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు మధువంశీకృష్ణ, పులి తిరుపతిరెడ్డి, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొంరు, కామిడి రత్నాకర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలి



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి

భూపాలపల్లిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పీఆర్సీని వెంటనే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడ చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి పట్టణంలో సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరుగగా ముఖ్య అతిథిగా చావ రవి హాజరై మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి, నాయకులు వీరన్న, శ్రీధర్, రమేష్ పాల్గొన్నారు.

కొందరికే రుణ పరపతి !

(5వ పేజీ తరువాయి)

చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మినహా ఇతర వాణిజ్య బ్యాంకులు పంట రుణాల జారీ ప్రక్రియను మందకొడిగా నిర్వహించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

- 2023 వార్షిక సంవత్సరానికి సంబంధించినవి 1991.55 కోట్లు టార్గెట్ కాగా 1453 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. 100 శాతం 72.97 శాతం మంజూరు చేసింది. ఇందులో అగ్రికల్చర్‌కు 1610 కోట్లకు గాను 952 కోట్లు ఇచ్చింది. ప్రాధాన్య రంగాలకు గాను 134.35 కోట్లకు గాను 98.92 కోట్లు రుణాలు మంజూరు చేసింది. ఇతర రంగాలకు 245.58 కోట్లకు గాను 401.60 కోట్లు మంజూరు చేసింది.
- 2024-25 కు గాను 2565.06 కోట్లకు గాను 1923.32 కోట్లు మంజూరయ్యాయి. 74 శాతం మంజూరయ్యాయి. వ్యవసాయ రంగానికి గాను 2055 కోట్లు టార్గెట్ కాగా 1219.48 కోట్లు మంజూరయ్యాయి. ప్రాధాన్యత రంగాలకు గాను 178.87 కోట్లు టార్గెట్ కాగా 107.62 కోట్లు మంజూరయ్యాయి. ఇతర రంగాలకు 594.2 కోట్లు మంజూరయ్యాయి.
- 2025-26కు గాను 2920. 33 టార్గెట్ ఉండగా రుణాల మంజూరు కొనసాగుతోంది. వ్యవసాయ రంగానికి 2147.31 కోట్లు టార్గెట్ ఉంది. ప్రాధాన్యత రంగాలకు 236.69 కోట్లు టార్గెట్ ఉంది. ఇతర రంగాలకు 535.99 కోట్లు టార్గెట్ ఉంది.

మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులు

(5వ పేజీ తరువాయి)

క్యూలైన్లు ఏర్పాటు చేసి, వారికి సులువైన దర్శనం అయ్యేలా చూడాలన్నారు. తల్లుల దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు భంగం కలగకుండా ఆధ్యాత్మికత పెంపొందేలా అభివృద్ధి చేపడతామని అన్నారు. గిరిజనులు, పూజారులకు ఏమైనా సందేహాలు ఉంటే తెలియజేయాలన్నారు. అభివృద్ధి పనులకు ఆరు నెలల సమయం ఉందన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగేలా శాశ్వత పనులకు ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మేడారం గిరిజనులు, పూజారులు భూసేకరణకు అడ్డు పడకుండా సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంలో ఏమైన సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దివాకర ద్వారా మీ డిమాండ్లు ప్రభుత్వానికి తెలియపరచాలన్నారు. మాస్టర్ ప్లాన్‌ను వాస్తు శిల్పి అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు.

స్వయం ఉపాధికి శిక్షణ కేంద్రాలు

ఏటూరునాగారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని యువజన రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య అన్నారు. మంత్రి సీతక్క సూచనల మేరకు గురువారం మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆహ్వానం మేరకు గ్రామ స్వరాజ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, చిన్నఎల్లయ్య పాల్గొన్నారు.

మాట ఇచ్చాం.. అమలు చేస్తాం..

ములుగు రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ములుగు మండల పరిధిలోని బండారుపల్లి గ్రామంలో గల బుడగ జంగాల కాలనీ ప్రజలకు రోడ్డు, కరెంట్, మంచినీటి సదుపాయలు కల్పిస్తామని మాట ఇవ్వడం జరిగిదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. గురువారం బండారుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎల్లావుల అశోక్ యాదవ్, గ్రామ కమిటి అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న, యూత్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, మాజీ సర్పంచ్ కక్కెర్ల అశోక్ గౌడ్, మహేందర్ పాల్గొనారు.

జీవుల మనుగడకు మొక్కలే ప్రాణాధారం

వెంకటాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీవో శ్రీనివాస్, ఎస్సై చల్ల రాజు అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట పాఠశాల ఆవరణలో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, రవి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ కారుపోతుల యాదగిరి, కొండ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, యువజన సంఘం నాయకులు కట్టెకోళ్ల వెంకటేష్, రెవెన్యూ అధికారి అలుగోజు శ్రీకాంత్, కలాం ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సర్వర్ అహ్మద్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన

మంగపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) మండలంలోని అన్ని గ్రామాల్లో పేరుకుపోయిన కనీససౌకర్యాలు కల్పించాలని, ప్రజా సమస్యలను తీర్చాలని కోరుతూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. అనంతరం స్థానిక ఎంపీడీవో బి. భద్రుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బీజేపీ నాయకులు అందజేశారు. కార్యక్రమాలలో బీజేపీ మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ. యాకూబ్‌పాషా(పాములపాషా), బీజేవైఎం జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్లా రాంకీ, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు పల్నాటి సతీష్, బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బొల్లికొండ సాంబయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టోల్ ప్లాజా వద్ద ఆందోళన

కాటారం, జూలై 3(ఆంధ్రజ్యోతి):మండలంలోని మేడిపల్లి వద్ద 353(సీ)జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా వద్ద మండల కారు ఓనర్స్, డ్రైవర్ అసోసియేషన్ నాయకులు గురువారం ఆందోళన చేపట్టారు. స్థానిక వాహనదారులు 10కిలోమీటర్లు వెళ్లాలన్నా టోల్ ఫీజు వసూలు చేస్తున్నారని, జాతీయరహదారిపై గాడీలు పడి రోడ్డు అధ్వాన్నంగా ఉన్న పట్టించుకోకుండా ఫీజు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక వాహనదారులకు టోల్ ఫీజు వసూలు చేయవద్దని సుమారు గంటన్నరపాటు టోల్‌ప్లాజా వద్ద కార్లు అడ్డంగా పెట్టి నిరసన తెలిపారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని హైవే అధికారులతో మాట్లాడతామని ఆందోళన విరమించాలని సూచించడంతో డ్రైవర్లు, ఓనర్లు అక్కడి నుంచి వెళ్లడంతో ట్రాఫిక్ క్లియర్ అయింది.

రాజ్యాంగ రద్దుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలు

ఏటూరునాగారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం నుంచి సోషలిజం, సెక్యులరిజం పదాలను తొలగించాలని, రాజ్యాంగ రద్దుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎస్ గార్డెన్‌లో అంబాల మురళి అధ్యక్షతన జరిగిన కేవీపీఎస్ ములుగు జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ వైఖరి సరికాదన్నారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ. దావూద్, కేవీపీఎస్ జిల్లా నాయకులు అంబాల మురళి, రత్నం ప్రవీణ్, గుగ్గిళ్ల దేవయ్య, వ్యాసం రమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మల్హర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రుద్రారంలో గురువారం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రస్తుతం వర్షాకాలం రోగాలు ప్రబలకుండా ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి వినయ్‌భాస్కర్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సూపర్ వైజర్లు రాధ, నాగరాజు, కార్యదర్శి సాయిచరణ్ ఉన్నారు.

భూమి కబ్జాపై ఎంపీడీవోకు ఫిర్యాదు

మహదేవపూర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): మహదేవపూర్ మండల కంఏద్రంలో అంబేద్కర్, షెడ్యూల్ కులాల నిర్మాణం కోసం కేటాయించిన భూమిని కబ్జా చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ తెలిపారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి షెడ్యూల్ కులాల వారి కోసం కేటాయించిన భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, ఎడ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చేకూర్తి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నల్లబుగ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడికి గాయాలు

మొగుళ్లపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన జె.అనిల్ అనే అన్‌మ్యాండ్ కార్మికుడు గురువారం విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. అనిల్ గత పదేళ్లనుంచి ట్రాన్స్‌కోలో అన్‌మ్యాండ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మొట్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పర్లపల్లి ఫీడర్‌లో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో సబ్‌స్టేషన్ నుంచి ఎల్‌సీ తీసుకుని విద్యుత్‌స్తంభం ఎక్కి ఎల్టీలైన్‌ను మరమ్మతు చేస్తున్నాడు. ఈక్రమంలో లైన్‌పైన ఉన్న 11కేవీ వైరు ఎల్టీలైన్‌కు తాకడంతో విద్యుత్ సరఫరా జరిగి అనిల్ విద్యుత్‌స్తంభం పైనుంచి కిందపడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడిన అనిల్‌ను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. లైన్‌మెన్, అసి స్టెంట్ లైన్‌మెన్‌లు విద్యుత్ స్తంభాలు ఎక్కి చేయాల్సిన పనులను అన్‌మ్యాండ్ కార్మికుతో చేయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : చదువు మధ్యలో మానేసిన వయోజనులు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు అభ్యసించాలని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఒక ప్రకటనలో కోరారు. ప్రతికూల పరిస్థితులతో పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయని వారు ఆధార్‌కార్డు, పూర్వపు పాఠశాల టీసీ, రెండు పాస్‌ఫోటోలతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఓపెన్‌స్కూల్ సెంటర్‌కు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 8897057622కు సంప్రదించాలని కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లు అందజేత

చిట్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్లు బాధితులకు స్థానిక ఎస్సై శ్రావణ్‌కుమార్ గురువారం అంధజేశారు. మండల కేంద్రానికి చెందిన కట్కూరి కుమార్, చల్లగరిగకు చెందిన పురాణం అఖిల ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. సీఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోగా అయా సెల్‌ఫోన్‌లను గుర్తించి వారికి అందజేశారు.

బిల్లులకు చిల్లుపై సర్వత్రా చర్చ

గణపురం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలల బిల్లుల విషయమై సర్వత్రా చర్చ జరిగింది. గురువారం ఆయా పాఠశాలలకు సంబంధించిన బిల్లులకు చిల్లులు కథనం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన విషయం విధితమే.. కాగా బిల్లులు స్వాహా చేసిన ఆ అధికారి తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. మండల విద్యాశాఖ ఉన్నత స్థానంలో ఉండి జీరో ఎన్‌రోల్ పేరుతో నిధులు మాయం చేయడం ఏంటని పలువురు తల్లితండ్రులు అసహనం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే ఆ అధికారి మాత్రం బిల్లులు మాయం చేసిన పాఠశాలల అధ్యాపకులను పిలిచి తనకు అనుకూలంగా వివరణ రాయించుకున్నట్లు తెలిసింది. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సెల్ టవర్ పరికరాలు దగ్ధం

రూ.1.50కోట్ల నష్టం జరిగినట్లు అంచనా

కాటారం, జూలై 3(ఆంధ్రజ్యోతి):మండలంలోని దామెరకుంటలో ఇండస్ కంపెనీకి చెందిన ఎయిర్‌టెల్ సెల్ టవర్ వద్ద గురువారం అగ్నిప్రమాదం సంభవించింది. టవర్ పక్కన బ్యాటరీలు, కేబుల్స్ ఇతర పరికరాలు ఉన్న షెల్టర్‌లో పొగవ్యాపించి మంటలు లేచాయి. స్థానికులు గమనించి సెల్ టవర్ నిర్వాహకులు, ఫైరింజన్‌కు సమాచారం అందించారు. దీంతో మంటల్లో సెల్ టవర్ పరికరాలు, కేబుల్స్, రూటర్లు అన్ని దగ్ధమయ్యాయి. కొద్దిసేపటి అనంతరం ఫైరింజన్ రాగా అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో భారీగా నష్టం వాటిల్లినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. సుమారు రూ.1.50 కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు

అభివృద్ధి పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్

మహాముత్తారం, జూలై3(ఆం ధ్రజ్యోతి): మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఎంపీడీవో కార్యాల య భవనంతో పాటు కస్తుర్బా పాఠశా లలో అదనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను గురువారం కాటా రం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ పరిశీ లించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల గురించి తహసీల్దార్ డీ. శ్రీని వాస్, ఎంపడీవో ఎం.శ్రీనివాస రావులను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో డీటీ సందీప్, ఆర్ఐ భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి



పాఠశాలల్లోని రికార్డులను పరిశీలిస్తున్న రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ

వెంకటాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని విద్యాశాఖ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థినీవిద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, ఉపాధ్యాయుల డైరీలు, మధ్యాహ్న భోజన రిజిష్టర్లు, అటెండెన్స్ రిజిష్టర్లు, బియ్యం స్టాక్ రిజిష్టర్లు, అన్ని రికార్డులతోపాటు లైబ్రరీగది, ఐఎఫ్‌పీ ప్యానల్ వివరాలు, సైన్స్‌ల్యాబ్, కంప్యూటర్‌ల్యాబ్, ప్రొజెక్టర్ వివరాలు, డార్మెంటరీ, కిచెన్ గదులను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయ న వెంట ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి.రాధిక, ఉపాధ్యాయులు జనగాం బాబూరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చిన్న కేశవరావు, టి.రాజయ్య, పీడీ వేణు, సీఆర్పీ పాడ్య కుమార్ తదితరులు ఉన్నారు.

పల్లెల్లో జోరుగా గ్రామదేవతలకు మొక్కులు

కాటారం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు గురువారం గ్రామదేవతలకు మొక్కుకున్నారు. మహిళలు డప్పు చప్పుళ్లతో బోనాలు ఎత్తుకుని పోచమ్మ గుళ్లకు ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. నేపథ్యంలో గ్రామాల్లో చాలా మంది కుటుంబాలతో తరలి వెళ్లి గ్రామంలో, శివారుల్లో ఉన్న పలు పురు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించు కుని పాడి పంట చల్లగా ఉండాలని కోరుకున్నారు.

- మండలంలోని రేగులగూడెం జీపీ పరిధిలోని బూడిదపల్లి, దామెరకుంట గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం పోచమ్మ కొలుపు, గ్రామ కట్టడి కార్యక్రమం ఘనంగా జరిగింది. బొడ్రాయి ప్రతిష్ఠాపన అనంతరం డప్పు చప్పుళ్ల మధ్య గ్రామ కట్టడి, గ్రామదేవతైన పోచమ్మను కొలిచే కార్యక్రమం వైభవంగా సాగింది. మాజీ సర్పంచులు దేవేందర్, రఘువీర్, మాజీ ఎంపీటీసీలు రవి, సులోచన ముత్తయ్య, కుల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలో గురువారం కురుమ కులస్థులు బీరన్న బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇంటికో బోనంతో బైలెల్లిన కురుమలు బీరన్నకు బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేశారు.



పోతరాజుల విన్యాసాలు చేస్తుండగా బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బోనాలు, యాటలతో వస్తున్న భక్తులు